విడిపత్రిక ౧ అణా

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬ 103221 నవంబరు 28 వ తేది 1935 గురువారము అర్ధ సం॥ చందా రూ. ౩

సంపుటము ౧౦. | తూపుబజారు, హైదరాబాదు - దక్కన్. శా. శ. ౧౮౫౭ శ్రీ యువ సం॥ మార్గశీర్ష శు॥ ౩ గురువారము. [illegible] | సంచిక ౯౯

అక్కన్న మాదన్నలు

హదీఖతుల్ ఆలమ్‌లోని వివరములు.

అబ్దుల్లా కుతుబ్‌షా (గోలకొండ సుల్తాను) కుమారులు లేరు. ముగ్గురు బిడ్డలు. పెద్దబిడ్డను బలవంతముగా ఔరంగజేబు కొడుకునకు ఇచ్చి వివాహము చేసెను. రెండవబిడ్డను వేరొక నవాబునకిచ్చెను. అతడు గోలకొండలోనే యుండెను. మూడవబిడ్డ పైసుల్తానునకు [illegible] అబుల్ హసన్ అను యువకునికిచ్చెను. అబ్దుల్లా కుతుబ్‌షా చనిపోయిన వెంటనే సింహాసనమునకై రగడ ప్రారంభమయ్యెను. సుల్తాను రెండవ అల్లుడు యుద్ధమునకు సిద్ధమయ్యెను. తాను అయ్యములగంటు తన బావిలకు (మామూలుగు) మున్నగు స్త్రీవర్గమునకు అయ్యములిచ్చి [illegible] సిద్ధమయ్యెను. అబుల్ హసన్ అప్పుడు సయ్యదుముజఫ్ఫరు యొక్కయు, అతని పేష్కారులయిన అక్కన్న మాదన్నల యొక్కయు సహాయము చేత ఇతర అభ్యర్థులను తనవశము చేసికొని ప్రభువుగా సంసిద్ధుడయ్యెను. (అక్కన్నను యెంకన్న అని గ్రంథకర్త ఉచ్చరించినారు)

ఇట్లు అబుల్ హసన్ (తానీషా) సుల్తానైన కొలది కాలమునకే మాదన్న ప్రధానమంత్రి యయ్యెను. ఇదివరకుండిన సయ్యదు ముజఫ్ఫరు ప్రధానమంత్రి తొలగింపబడెను.

కర్ణాటకదేశపు బ్రాహ్మణుడైన మాదన్న అధికారమును పొందిన తర్వాత ఇస్లాము మతప్రచారమునకు వ్యాప్తి ఆగిపోయెను. బ్రాహ్మణులు దేశము వ్యాపించెను. మాదన్న అత్యంత సామర్థ్యము సంపాదించుటచే నగర సమీపమున నొక దేవాలయమును కట్టించి హిందువుల చేత పూజలు సలుపుచుండెను. తాను తన సోదరుడగు అక్కన్నయు స్వయముగా వెళ్ళి పూజలు సలిపెను. ఇతర ఆవిర్భావము [illegible] చేసెను. ఒకటి పని [illegible] సముతో సయ్యదులతో నిల్పెను. "మా తాత తండ్రులు విగ్రహాలు పగులగొట్టుచుండిరి. ఇప్పుడన్ననో విగ్రహములకు [illegible] నిచ్చినది" అపూర్వ విన్న సయ్యదుల కండ్లకు [illegible] అశ్రుప్రవాహము నదిగా పారెను!

భూమిపన్నుల వసూలు (మాల్గుజారి) బ్రాహ్మణ సోదరుల వశమయ్యెను. ఈ సోదరులు సాధారణముగా "నా మాగ్ని భూమియగునట్లు" జనులపై ప్రాముఖ్యము చూపుచు వారికి పంచి సహాయముచేయుచుండిరి." మరియు మొగలులను, ఇతర పరదేశీయులను నుతించెను. ఇట్లుండగా ఒక పరదేశీ మహమ్మదు ఇబ్రహీం అనువాడు [ఓనిసే ఖలీలుల్లాఖాన్ అనుచుండిరి] తన ముఖస్తోత్ర పాఠములు చేసెను. నవ్వు వినయాలచేతను, కుట్రల చేతను, తుదకు ఉన్నతపదవియగు సలర్ పదవిని సంపాదించుకొనెను. అతడు తన ముద్రపై "సాజాగా ఉక్కిరి" [షాక్స్] మాటల ముద్రించుకొని యుండెను.

"పాదుషా వారి దయవలన విద్యాజ్ఞానుడైన పండితుని దయవలన ప్రభువైన ఇబ్రహీం సర్ లష్కర్ ఖలీలుల్లాఖాన్ అయ్యెను" ఇట్లుండగా మొగల్ సైన్యము గోలకొండపై ముట్టడి వేసి అబుల్ హసన్ [తానీషా] సైన్యమునోడించెను. [ఈయుద్ధములో మాదన్న మామకొడుకగు రుస్తుంరావు అనునతడు మంచి శౌర్యము చూపించెను] ఓడిన తానీషా మొఘల్ పాదుషా అడిగిన షరతులవలన ౧కోటి ౨౦ లక్షల పేష్కషు ఇచ్చుటయును అక్కన్నమాదన్నలను పదభ్రష్టులను జేసి కారాగృహములో నుంచుటయును ముఖ్యమైనవి. కాని అబుల్ హసన్ అక్కన్నమాదన్నలను ఖైదులోనుంచుట కంగీకరింపకపోయెను.

అప్పుడు సరోమా, జామీసాహెబ్ అను బ్రాహ్మణ సోదరుల శత్రువులైనవారు అబుల్ హసన్ సుల్తానుకు తెలియకుండునట్లుగా రహస్యముగా అక్కన్నమాదన్నలను చంపుటకై కూలికి ఏర్పాటు చేయబడిరి. ఈ దుర్దృష్టులగు సోదరులు కోట దిడ్డివాలయము నుండి యింటికి వెళ్ళుచుండగా వారిని యూహించక పట్టుకొని తలలు కోసి నొకసర్దారుని చేత వారి తలలను యుద్ధరాజగు ఔరంగజేబునకంపిరి [ఇది మార్చి ౧౬౮౬ లో జరిగెను]



అమాత్య శేఖర అక్కన్నగారు

ఔరంగజేబు అబుల్ హసన్ తానీషాపై యీ క్రింది నేరారోపణలు చేసియుండెను

"అదురదృష్టుడును, నీచుడునగు తానీషా యొక్క దుష్కార్యములు అతని దూరదృష్టి రాహిత్యమువలన జరిగినవి. ఆదుష్కార్యములు వర్ణనాతీతములు. నాల్గు కొండలిలో కొన్నియివి

[౧] అతడు తన యొక్క రాజ్యకార్యభారమును దుర్మార్గులను కొందరు [viciows nfidel] చేతనుంచెను సయ్యదులను, షేకులను గొప్పవారిని ఆక్షేపించి క్రిందనుంచెను.

[౨] కోర్కెకును ఇష్టానుసారము పాపమునకును న్యాయమునకును నాస్తికతకును ఫక్కీరిని నతడు భేదము గాంచడు

[౩] అధర్మపరుడగు కాఫర్ అయిన శంభా [damned infidel]కు అన్నివిధముల సహాయము చేసెను మరాఠా ప్రకారము కాఫిర్లకు సహాయము చేయరాదు

[౪] ఇటీవల నె అతడు ౧ లక్ష హొనాల (నాణెముల) శంభాకు పంపెను

మా చిన్న కథ

రవికలగుడ్డ

శ్రీ బొడ్డుబాపిరాజుగారు

"స్వామీ బయ్య సంపాదన బూబమ్మ చెవి పోగులకే చాల" దన్నట్లు: నా [ఆంధ్ర జంఝ్యాలపాపన్న పాపయారాధ్యుల రామచంద్ర మూర్తి] జీతం రాళ్ళు నాలుగూ నా భార్యామణి ఒట్టిలకు సరిపోవు. ఇకనిసంఎబలుపు సంపాదించలేని నాబికి పెంద్ర ఎరుకు. కన్న అద్దెవుం వస్తుందని వాయిదాలు సంగతి కొను. మనిషి అన్నంపెట్టి కంత్యప్త పడచగలం. కాని, ఒట్టిచ్చి మెప్పించలేం. ఉదాహరణకు: పదునగు పెట్టిన క్రొత్తగుడ్డు వడ్డించిన పదార్థాలే జిగబిడిచి చూసు తెచ్చినవి సుతరాం ముట్టను. కాని, మామగారికి కక్కే మించి అంపుకోలు ఒటిలిస్తే, చాల. పని మూలు బిగిస్తాను. కాదూమరి!

కుసుమట్టిగా సంసారం దిద్దుకపోతె ఒక్క ఆడవాళ్ళకుండాలి. అంతేకాని, నాలాంటి గివాడికెంతువున్నా ప్రయోజనం హుళక్కే. భాముట్టుమ నాకు అనవసరపు ఖర్చులేదు. కాఫీ, టీ, చుట్టా, బీడీ, సిగరెట్, ఎత్తలపాల్ ఇత్యాదయాలేమీ అలవాటు కాలేదు వాటి ప్రస్క మూలని మాయింటివారి మహారాములను నా పొదుపు లెక్కవరాలేదు, భగవంతుడు రక్షిస్తే ఆవిడగారికి సబ్బులు, పౌడరు, సెంట్లు, మప్ప తంకాలేదు, ఎంతవరకూ ఒట్టుపైనే మోజంతాను. నిజానకు వస్తే కాపురానికి వచ్చింద మొదలిప్పటివరకు నా చేత్తో గిజంగుడ్డకొనిపెట్టలేదు. ఆవిడగారు కొన్నదానికి బిల్లు చెల్లించడమే నా పని. అఘోరం అవిడ మెప్పుకొన్నది గనుక తెలపినిపడ్డాను కాని, నాకు బేరం చేయడమే రాదు. అసలెట్లా బేరమాడాలో చేతేకాదు, మరి నాగుడ్డలవిషయమంటే? అంతకు మునుపు పెద్దలచాటున ప్రూచీ వెళ్ళిపోయేది. మొన్నటి నుంచి మావాళ్ళే నావిషయం కూడా అదాలత్ చేస్తూవున్నారు. అంతెందుకు? ఎంతపెడల్పు పన్నావుంటేనా చొక్కా కెంతపడుతుందో నాకింతవరకు తెలియదు. కాని, మారాణీసాహెబా కన్నీ తెలుసు. శెత్తెడుగుడ్డ దర్జీవాడు మిగిల్చాడాపళా లాగిం దన్నమాటే. ఇంతకూ నాచేతయిందేమంటే! కొన్న ప్రతి వస్తువునూ మెందుకూ కొరగాని దానిని చేయడం!

మొదటి తారీఖునాడే అఫీసులో జీతం అందుకోవడం. అదితెచ్చి ఆవిడగారికి దాన దమన వినిమయ విక్రయాది సర్వాధికారాలతో స్వాధీనంచేయడం. ఆవిడ అంతకుపూర్వమే భర్తృ్మయించుకొని వుంటుంది: గ్లాస్కో—మల్లుమీద నల్లచారల రవికలగుడ్డ ఒకటి; మొన్నే ప్రక్కింటి మీనమ్మగారు కొన్న మాదిరి పుట్టమున్న చీర ఒకటి. ఆ నెలలో అవికొన బడ్డవన్నమాటే. పాపం! కొన్నవన్నీ నాకు తెచ్చి చూపిస్తుంది. నేను తన తెలివితేటలకు మెచ్చుకోవాలని కాబోలు వుషక్రమణికలోనే "ఏమను కొన్నారో ముందుగజం రూపాయి పావలా చెప్పాడు. ఎంతో కో?" అని వర్తకుని అత్యాశ వుపాలంభిస్తూ పూరుకొంటుంది. "నేనెంతక్కెన్నావు?" అంటానని నాకు తెలియందికనుక యీనాటకమంతా! నేమత్తలవూగిస్తూ పూరుకొంటాను. ఎట్లాగూ చెప్పకతీరదు. చివరకు "నాణ్ణసత మతంచేసి ఎట్లాగయితేనేం గజం తొమ్మిదణాలుచేసి పుచ్చుకొన్నా"నని నాకేసి జయస్మితంగా చూస్తుంది. మెచ్చుకుంటానని ఆశ. నేను తెలివి తక్కువవాణ్ణి గనుకనా!

"అబ్బే! అంతెందుకు! మొన్న నాతోటి గుమాస్తా పెళ్ళాంకోసం అచ్చుయిదేరంగు, యిదేమోస్తరు, కొంచెం యింతకంటే సన్నంగా కూడావుందిగుడ్డ; గజం ఆరణాలుచేసి పుచ్చుకొన్నాడు ఎజార్లో" అంటాను నిక్కచ్చిగా; నిదానంగా. ఆవిడనిలువునా తెల్లపోయి వూరుకొంటుంది. అసలుమాట నాతోటి గుమాస్తా పెళ్ళాం యింకా కాపురానికేరాలేదు. అతనికి వివాహంఅయితేనా! నాకు రవికగుడ్డకొనటమూ లేదు నేమాడనూ లేదు. అదంతా ఒకనేపథ్యం లెండి.

ఆవిడను రకరకాల గుడ్డలు వాటిధరలు వర్తకులకంటే బాగా తెలుసు. ఫలానా రకం ఫలానా మోస్తరుఅంటే ధర, ఎక్కడ చెప్పేస్తుంది. ఊళ్ళోకొకిదిగిన క్రొత్తరకం మాయిల్లుతొంగిచూచిందన్న మాటే. ఒట్ల కావిళ్ళవాళ్ళందరికి మాయిల్లు తెలుసు. నాకుమాపించే గుడ్డలమాటలెక్కువని కొర్సుగా వుంటాయి. ఏగుడ్డచూపినా ఎన్నోకవిప్పినా "తాన్లుతాన్లూ కట్టలుకట్టలూ" మూసోగా "యీకొద్దిమిగిలిం"దంటూరు, ఈ మ్ప్పన్న అక్కొన్లమిటి గొప్పవాళ్ళమిటి అంటిపెడ్డాలు తమదగ్గరకొంటున్నారన్నట్లు వినయపూర్వకంగా చెబుతారు. పొరుగింటివాళ్ళకి చ్చెమంటారు. కావలిస్తేఅడగమునికూడా. దాంతో టోపివడిపోయిందన్న మాటే నాకుమట్టుకు అనుమానమే, మాఆవిడ ప్రతివస్తువులో మోసం వెంబూవున్నదని. అందుకి నేఆవిడ గొప్పచేసిందాన్ని నేనుతీసివేత క్రింద కడతా.

అర్వాపళ్లాలవారు, "చేగోడీ" బుట్టలవాళ్ళు, జంతికలజంగెళ్ళ అసామీలు. ఎక్కువగా పిల్లలున్న యిళ్ళదగ్గర కొచ్చేటప్పటికి కత్తితో పళ్ళెంమ్రోగించేటట్లు; మగవాళ్ళు యింటిదగ్గరలేని అవకాశాల్లో—వాళ్ళబేరానికి గిరాకీతగిలేచోట్లు తెలుసు —కనిపెట్టి "ఒట్టలో" యంటూ కూలీవాడితో కేకవేయిస్తారు. ఏమహాతల్లో మగడియిబ్బందేనా చూడకుండా కొవిడదింపమంటుంది. ఇరు మ్మ పొరుగమ్మ పిలవని పేరంటంగా ప్రోగవుతారు, "ఏకేమో! మీ ఆయనకుకావలసినంత అర్జన" అని ఎగ్రదోస్తారు. వచ్చినవాళ్ళూరుకొంటారా మరి! అమాటతో కావిడదింపించిన పెద్ద మనిషి కొనకపోతే తనహోదా భర్తహోదా ఎక్కడవీధినిపడుతుందోఅని తప్పకుండా ఒక రవికలగుడ్డయినా కొనితీరుతుంది. పరిస్థితులలాంటివి!

అన్నిటికంటే తమాషాసంగతేమంటే? అకావిడివర్తకులు వాళ్ళో అప్పుడు చేతిలోడబ్బులేదని సందేహిస్తూవున్న యిల్లాలికి [అకుటుంబం సంగతులన్నీ యిదివరకే తెలిసివుంటాయి లెండి] "ఫరవాలేదమ్మా! ఈనెలలో పైకంఅందకపోతే వచ్చేనెలలో యిద్దురుగాని; ఎక్కడికన్నా యిల్లడిచిపారిపోతారా యీభాగ్యానికు!" అంటూ రెట్టిక్కరెట్టెఅయిన వాళ్ళ కరీదుమీద గజానికి అణాబేడా యెక్కువతో డిగ అంటకడతారు. నెలతిరక్కుండా అప్పు ఎట్లాగూ వొసూలు చేసుకొంటారు. సాధారణంగా యిటువంటి అరువులు విల్వారకం సరుకును ఎక్కువగా వుంటవి. కావిడ బరువు తగ్గిందని వాళ్ళూ డబ్బివ్వకుండా (ప్రస్తుతం) గుడ్డవచ్చిందని వీళ్ళూ ఆనందిస్తారు. ఒక దెబ్బతో రెండుపళ్లు! ఈ ఎరువంతా విరుచుకొని నాలాటి ఆ అమాయకపు భర్త తలమీదో విరుచుకు పడుతుంది.

కథకంటే వుపోద్ఘాతం పెరిగింది. అధునిక కావ్యాలలోని తొలిపలుకు మోస్తరు, నాటకరంగాలమీద వుపన్యాసం విగ్రంగా; కాఫీ హోటల్సులోని అలస్యం ఫక్కీని; మాపొరుగింటి అచార్యులగారి రాగాలాపనవలె; మావాడు చీరకట్టిందానికన్నా అద్దంలో చూసుకొంటూ కుచ్చెళ్ళు సవరించుకొనే అట్లు. ఇకచాలు. వినుగుప్రదుతుంటెక్కువైతే, అసలుకథకు వద్దాం.

ఆరోజున అదివారం. ఆఫీసుపనిలేదు. పగలు నిద్రపోయినా ఆరోజే. పెళ్ళాంతో కులాసాగా మాట్లాడినా ఆరోజే. అధికారి చివాట్లు తప్పినా ఆరోజే. వారంరోజులూ పడ్డశ్రమకు అటువిడుపు అదే. అయిదుగంటలవుతుంది. ఇరకాటేసంకాలం వేడితగ్గలా అషాఢమాసమైనా తొలిమేఘుం యింకా తొంగిచూడలేదు. ఇంట్లో వూరకేకూర్చుండేదానికన్నా ఒకసారేనా చుట్టివద్దామని బయల్దేరాను. అంతలో మా ఆవిడపిలిచింది. చావిట్లో చూద్దునుగదా కావిడ దింపుకొనివున్న ఒట్టలవర్తకుడు. నిన్ననే జీతం తెచ్చి చేతిలోపోశాను. అప్పుడే కర్పూర "శ్రీరాములు" పెట్టింది. "ఎట్లాగూ కొనకమానవప్పుడు నేవద్దని నిష్ఠూరం పొందడం ఎందుకొచ్చిం"దని "ఔ"ననలేదు; "కా"దనలేదు. అవర్తకుడు నన్ను చూడ్డంతోనే "పంతులుగారూ! దండా"లన్నాడు. అవ్యాపారం తీవాజ. ఇచ్చినగణ్ణం పూరికే పోవదమెందుకని అందిపుచ్చుకొంటూ, నేను సిద్ధమే! అన్నట్టు దగ్గరున్న కుర్చీలో చదికిలబడ్డాను.

వర్తకుడు మూటలువిప్పి కోకల రకాలుచూపిస్తున్నాడు. ఎన్నిరకాల మిల్లులో వల్లించాడు ఎన్నిరకాల రంగులో చూపించాడు. అన్నిటికీ మా ఆవిడ ఏదో సమాధానాలందిస్తూనేవుంది. నేను కళ్ళప్పగించి చూట్టం మినహాయిస్తేనా పనేమీలేదు.

లైటు వెలిగించబడ్డది. అక్కడను తేలపడి. కోకలేమీ నచ్చలేదు. రవికల గుడ్డల్లోకి దిగింది బేరం. "క్రొత్తసరుకండీ అమ్మా!" అంటూ వర్తకుడు చాలాతాన్లు పడేశాడు. మా ఆవిడ ప్రతిగుడ్డా నాణెం చేస్తూవుంది ఒకరంగు చూపించి "ఇదిచూడండీ" అంది. నాకు రంగునచ్చింది. కాని. దానిమీదవున్న చిన్న చిన్న పువ్వులు బాగాలేదు. నేనొక చారలగుడ్డ తీసి చూపించాను. "ఇప్పుడు చారలు పసందుకావంకీ?" అంది. వర్తకుడు ఒక గుడ్డతీసి "యిప్పుడీరకానికి చాలాగిరాకివుంది మార్కెట్టులో" అన్నాడు. నాకూ కొంచెంనచ్చిన వాలకంలో "ఏదీ" అని అడిగి తీసుకొన్నా. మాఆవిడ చూచింది. "ఎందుకండీ; వద్దు. మొన్న రామమ్మగారికోడలు కుట్టించుకొంది. ఒక్క చాకిరమంటే వొళ్ళుచాకిరం! రంగువెలిసి కూరాకు గుడ్డయింది." అని దానిగుట్టు బయట పెట్టాననుకొంటూ సగర్వంగా వర్తకునకేసి చూసింది. ఇటువంటి విషయాల్లో వాళ్లు తటస్థులై వూరుకొంటారు.

రంగు బాగుంటే వెలిసిపోతుంది. పువ్వు మెచ్చుతే రంగుకుదరదు. ఒడీయిదీ నాకుబాగుంటే ఆవిడకునచ్చదు. ఆ విడకు పువ్వు నచ్చితే నాకు రంగు నచ్చదు. నాకు నచ్చితే ఆవిడకు యిప్పటి పద్ధతికి సరిపడదు. రంగూనచ్చి, పువ్వూనచ్చి, యిద్దరికీ సరిపడ్డది ఇది వరకే అటువంటిది వుండి వుంటుంది. ఈబేరం యేనాటికి జతపడను?

పాపం! వర్తకుడు విసుక్కోకుండా ఇంకో మాటకూడా విప్పాడు. అతనిఓర్పుచూస్తే నాలోనాకే "ఛా, ఒకటైనా కొనకపోతే ఏం బాగుంటుం"దని పించింది. అక్రొత్తమూటలో నుంచి పసుపు పచ్చరంగుచూపించాడు. దానికంటేకొంచెం ముదు, రంది ముక్కుపొడుం రంగుచూపించాడు, దానికంటే కొంచెంలేత, అని పూర మాయింపువర్తకుడు విసిగిపోయాడు. ఆవిడతో నికలాభంలేదనుకొని నావంకతిరిగి "పంతులుగారూ! మీకు బాగా తెలుసు మీరు చూడండీ" అన్నాడు "వారికంత తెలీదు బట్టాల్సా" మని మా ఆ బిడ సార్వభౌమ వెళ్ళబోసింది. ఓ? పంతులుగారికే తెలియదటున్నారుగా?, అని ప్రశ్నార్థకంగా నాకేసిచూస్తూ నన్ను వెనక్కి తీసుకొన్నాడు. అసంభాషణ ధ్వనితంగా నాకు కలకలఇంకా... సుఖ్ నాకేం చేత గాదని తెల్పడం. బేరాయమాడినా, నాసంగతేమీ తెలియకపోయినా, వర్తకుడు నన్ను పెద్ద చేయ్యడం. సరే. నేనే యీ బేరం చేయాలని సంకల్పం స్థిరపడ్డది. ఆవిడే అంతట్టితో చాలించుమనని. ఇక నేనే బేరం మొదలు పెట్టాను. ఎందుకనో ఏమో, చూస్తానేవుంది కాని మా బేరంలో, మాసంభాషణలో కలుగచేసుకోలేదు మాగిదానివలె.

అదికాదని యిది. ఇదికాదని అది. నాలుగైదుగుకాలు చూశాను. వర్తకుడు ఎట్లాటివాళ్ళకిది బాగుంటుంది నల్లటివాళ్ళకది బాగుంటుంది. చామనచాయకిది పసందవుతుంది. అనిమధ్యమధ్య ఉపలాలిస్తూ వున్నాడు. అతనిమాటలు చాలా న్యాయ సమ్మతంగా వున్నాయి. వర్తకుడు కదా కొరు కాదురా! అనుకున్నాను.

అంతలో హఠాత్తుగా ఏదో జ్ఞాపకం వచ్చినట్టు మొన్ననేమీ బాంకి మేనేజరుగారి భార్యగారూ కూడా తీసుకొన్నారండి! ఇక నాదగ్గిర ఒకరవికకు మాత్రంవుంది. మంచినాణెం. క్రొత్త రకం. ఎక్కువమంది పసందు చేసింది. అని, అదీయిదీ వెదికి అఖరికి దాన్నిగావించి పైకితీశాడు. నిజానికి రంగుచాలాబాగావుంది. దట్టమైన కొండ మబ్బులో లేత ఆకుపచ్చ కలిసినరంగు. మా ఆవిడ ఎఱ్ఱనిశరీరానికి అదిచాలా బాగావుంటుంది. దానిమీద జరీతారు సన్నబుటావుంది: బెనారస్ సిల్కులాగా అదికూడా ఒకరకమైనసిల్కే. చేతికి మెత్తగావుంది అందానికి అందం, నాజూక్కు నాజూకు. ఎ వుంటుందో, అని మా ఆవిడకేసి చూశా. ఆకళ్ళలో ఏమీ పోల్చుకోలేక పోయాను. "ఇక మీతో వేడుక బేరాలాడను. సరిగా చెప్తాను మొన్నవారింటి వద్దగజం రూపాయిచేసి యిచ్చాను. ఒక బేడా తగ్గించుకోండి. ముప్పాతికగజంవుంది. పదణాలన్నా". అన్నాడు నేనది రేరెండురూపాయలలో వుంటుందనుకొన్నాను, నాకొకర చాలా చౌకఅనిపించింది. జరీబుటాసిలుకు; గజంపద్నాలుగణాలు! అబ్బే! న్యాయంగా గజానికొక అణాచొప్పున లాభం చూచుకొని యియ్యి. ఇకమారుమాటాడవద్దు!" అన్నాను ధారీసలహాగా.

వర్తకుడు కొంచెం సణిగి, కొంచెం గొణిగి సరే, అయితే మీరామాటన్నారు గనుకగజం ముప్పావలాచేసి తీసుకోండి. అన్నాడు. అంతలో ఆవిడ "ముప్పాతిక గజం జాకెట్ కు చాల్తుందా" అన్నది. వర్తకుడు "చాలమ్మా! చాలు, మొన్నవారూ అంతేతీసుకొన్నారు." అన్నాడు, అతడబద్ధమాడతాడా, అని గుడ్డ తీసుకొని డబ్బిచ్చి పంపాను. అబ్బా? ఏం బేరం అంటూ వొళ్ళు విరుచుకొని తలమీద బరువు తేలికపడ్డట్లు అటునుంచిపెడ యిటుకు త్రిప్పాను. మాబీబీ నన్నుచూచి ఫకాలుమన్నది. నేనూ డిటో

ఉదయం గుడ్డచూస్తినికదా మంచిరకం టోపీ. జరీబుటాకాదు, నల్లకాదూకాదు; శుభలేఖలమీద బంగారపక్షరాలవంటి అద్దకంఅది ఈరహస్యం నాకంటేముందుగా మా అవిడకు తెలుసు. కాని, నా తెలివితక్కువను పట్టివడ్డానికే వద్దనక కదనక వూరుకొంది. సరే ఏమంటే ఏముంది? చేసినపనినికూడ దీసుకోవడం కష్టం. నచ్చికొన్నాం వెంటనే దర్జీని పిలిపించాను. గుడ్డచూసి అబ్బే! సామలారకమండీ పంతులుగారూ! "రేషక్ సుల్కు— అర్కు—రకం" అని పెదవి చప్పరించాడు. నాకు చాలా కించగా వుంది. "ఏదో కొన్నాంలే, రవికల గుడ్డకేం"? అన్నాను సంతృప్తిగా. గుడ్డకొలిచి "అరే! యింకా పాతిక కావాలండీ! జాకెట్ కాదు,.. అన్నాడు దీనికేమందు?

ఆగుడ్డ జేబులో వేసుకొని నాలుగైదుగురోజులు బొజారంతా గాలించాను. ఆమోస్తరు గుడ్డఎక్కడా లేదు. మళ్లీకావిడవాడు కంటికే కనిపించలేదు.

ఆవిడనంటే యిష్టమొచ్చినట్లన్నా ఇప్పుడూ ఎక్కువవేల పెట్టడమే కాదు. తక్కువకు గుడ్డా, అటువంటిదిక దొరకదు రవికకు ఛాయ. ఏదారికి వెళ్లో అగుడ్డచూచినప్పుడెల్ల మా ఆవిడ నన్ను వెక్కిరిస్తూ కథ జ్ఞాపకం చేసుంది. శేషం మరల మరి.

లేఖ

మున్నూరుకాపుల చరిత్ర

పైవారి చరిత్రనుగురించి పరిశోధన చేయుచున్నటువంటి శ్రీయుత చిలుకూరి వీరభద్రరావుగారికి కాపు సోదరులతరఫున కృతజ్ఞతను తెలుపుచున్నాను.

మున్నూరుకాపు లనబడుచున్నటువంటి తెగ ప్రత్యేకముగా వొక్క నిజాంరాష్ట్ర పరిధులలో మాత్రముండుటచేత కేవలమిది వలసమను కొనేరమనియు, సంఖ్యావాచకమే యనియు, శ్రీ వీరభద్రరావుగారు ప్రకటించియుండిరి. ఇదితప్పక యదార్థమై యుండవచ్చు. కానివారు యీతెగ కేవలమొక్క నిజాం రాష్ట్రమందే యుండుటకు కారణమేమి? పోని బొంబాయి, పూనా, షోలాపూరు, నిజామాబాదు మెదకు మొదలగు రాష్ట్రములలో నున్నారని కూడ చెప్పకొనినచో వారీ నిజాం రాష్ట్రము నుండి వలసపోయినవారే! ఈవిధముగ యేప్రాంతములనుగాని, తెగగాని, ప్రత్యేకించి కొన్నికొన్ని రాష్ట్రములకే జెందియున్నవాయని యాలోచిస్తే, యట్టివేవియు కనుపడవు. ప్రస్తుతము తెగ, హిందూ దేశమంతటను విస్తరించియుండడమేమిటి యీపై ప్రత్యేక తెగమాత్రము నిజాంరాష్ట్రమునకే జెందియుండుటను మాత్రము శ్రీ వీరభద్రరావుగారికే గాక ప్రతివారికి విస్మయము గల్గకపోదు. అట్టిచో సంఖ్యావాచకమగు శబ్దమునే పవిత్రముగా భావించుచు, కాపుసోదరులు కొందరు మాత్రము దానిని ఘనముగాభావించి, సంఖ్యావాచకము నేమల సామముగా పిలుచుకుంటూ పిలిపించబడుచు, దానిని వెల్లడిచేయుటకు సర్వశక్తుల ప్రయత్నించుచుండుట కేవల మవివేకము. కొందరిది సనాతన పదమగుటచే, గౌరవనీయమని విశ్వసించుచున్నారు. ఈనాగరిక ప్రపంచమున సనాతనముగ వాడబడుచున్నటువంటి యెన్నెన్ని యాచారములు దురాచారములుగా పరిగణింపబడుటలేవు? ముఖ్యముగ విషయమేమనగా కలమీ సంఖ్యావాచకము ... చియే, ఆంధ్రకాపు సోదరులతో, స్నేహ, బాంధవ్యము లరికట్టబడినవి. నేనాంధ్రుడ నగుటచే యీ దక్కన్ కాపు సోదరులకన్న నా ... వయసు గ్రహనీయము.

దక్కన్ కాపుసోదరుల, యాంధ్రకాపు సోదరులతో స్నేహ, బాంధవ్యములు వృద్ధి చేసికొన వలయునంటే సంఖ్యావాచకముగనుండు వాడబడుచున్నటువంటి యీపదము నుపయోగించుకొనకుండ వుంటుంది. లేకపోతే స్నేహ బాంధవ్యములు వృద్ధిపొందకపోవును. ముఖ్యముగ యువకులు ముందడుగువేసి, యుద్ధముగా నున్నటువంటి కట్టను, గండెల్లుత్రవ్వుటకు ప్రయత్నించవలసినదిగా నేనువారిని ప్రబోధించుచున్నాను.

ఇదివరకట్టి గండెల్లుత్రవ్వి యాంధ్ర కాపులతో బాంధవ్య సౌఖ్యము ననుభవించుచున్నటువంటి శ్రీయుతులు ... కాసుల వెంకటస్వామి, మిట్ట ... మెంతయో ప్రశంసనీయులు.

ఇట్లు
యం. వి. ...





గ్రామ సమాచారములు

మొగిలిగిద్దలో పారిశుధ్య లోపము

షైద్వేస్టేషను నావునగరునుండి, ప్రగతి రాజ మార్గముపై ౬ మైళ్ళ దూరమున మొగలిగిద్ద యను నొక కస్బా గ్రామమున్నది. జనాభాను సట్టి చూచిన తాలూకా స్థానమును, పర్గికన్న పెద్దది. ఇక్కడ, పాల్మాకుల ... ఉన్నత పాఠశాల కలదు.

వైద్యశాల

రెండు సంవత్సరములనుండి, ఇక్కడ సహాయ వైద్యశాలయొకటి మిష్టర్. వాసుదేవరావు ఎల్.ఎం.ఎ. డాక్టరు గారిచే నడిపింపబడుచున్నది. డాక్టరుగారిక్, ప్రజలనుబంచు సానుభూతి, దయగలదు. మొన్ననే పురజనులు తమకు శాశ్వత వైద్యశాల కావలయునని వైద్యశాఖ నాజంగారికి, మహజరు పంపుకొనిరి.

పారిశుధ్యము సున్న

ఇంతపెద్ద గ్రామమైనను, పారిశుధ్యమేమియులేదు. ఇందువలననే ప్రతి సంవత్సరము, ప్లేగు, మలేరియాలు బాధించుచుండును. గ్రామమధ్యమున రెండు పెద్ద మురికికాలువలు పారును. అందు మలేరియా మొదలగు అంటువ్యాధుల సూక్ష్మక్రిములు పుట్టుటకెంతో అవకాశముగలదు.

నీటివసతి

గ్రామమధ్యమునవొక, పెద్ద భావి యుండెను. అది అందరికిని నీరందచేయుపుణ్యముగట్టుకొనుచుండెను. కాని ఇపుడది శిథిలావస్థలోనున్నది.

భువనగిరి యిండ్ల పన్ను హెచ్చింపు

దువ్వం తాలూక్దారు గారి వద్ద దరఖాస్తు

[స్వ. వి.] భువనగిరి.

ఈగ్రామమునందు ఇండ్లపన్ను ఈవరకే అధికముగానున్నదని యనుకొనుచుండిరి. దానికి పైపెచ్చుగా నిపుడు ఒకటికి ఒకటిన్నరచొప్పున ఈపన్ను హెచ్చించబడినట్లు తెలిసి గ్రామస్థులందరు దువ్వంసా॥ గారివద్ద దరఖాస్తు పెట్టుకొనిరి. దయామయులగు దువ్వం తాలూక్దారుగారు దానిని పరిశీలించుచున్నారు. మొన్నటి రోజున మాల్గుజారి శాఖాధ్యక్షులగు శ్రీ. టాస్కర్ సా॥ బహద్దరుగారు ఇచ్చటికి విజయం చేసినప్పుడుగూడ ఇండ్ల పన్నుభారము తగ్గించుటకు గ్రామస్థులు దరఖాస్తు ఇచ్చియున్నారు.

మోటారు టక్కరు

మొన్నటి రోజున ఒకమోటారుకారు ఒక చాకలి పై కెక్కసాగెను. సుమారు పది సం॥ వయస్సుగల ఆబాలకుడు ఆదెబ్బతో రెండు కాళ్ళు ఒకచేయి గూడ విరిగినవట. వైద్యాలయములో చికిత్స జరుగుచున్నది. మిక్కిలి అపాయస్థితి యందున్నది.

జీడికల్ జాత్ర—పోలీసు వసూళ్లు

ఈసంవత్సరము జాత్ర చాలమంచిగ జరిగెను. ఒక నూతనపద్ధతిగూడ కనుపడెను. అదేమన గుండములలో స్నానముచేసి వెళ్లువారివద్ద పోలీసులు లాఠీలతో నడ్డముతిరిగి పైసలు వసూలుచేయుచున్నారు. ఈక్రొత్తహక్కు యెన్నటి నుండికలిగెనో తెలియదు.

రామన్నపేటలో గుహ

ఈలోపల రామన్నపేట బస్టాఫునకు అరమైలుదూరమున ఒక బండను పగులగొట్టుచుండగా నొకజలధార బయలుదేరెనట. అలోపల నొకచిన్న గుహయున్నదట. అందులో నరసింహస్వామి విగ్రహము కనిపించెనట. విగ్రహములకు పూజజరుపుచున్నారట. అనేక ప్రజలు వెళ్లి చూచివచ్చుచున్నారు. దీనిగురించి సంపూర్ణసత్యము తెలిసినవారు ప్రకటించగలరు.

పశ్చిమ గోదావరి జిల్లా ఆంధ్ర మహాసభ

ఏలూరులో జరుగును

[స్వకీయ విలేఖరి]

ఏలూరు నవంబరు ౧౯

ప్రథమ పశ్చిమ గోదావరిమండల ఆంధ్ర మహాసభ డిసెంబరు నెలలో ఏలూరుపురమున జరుపుటకై యీరోజు సాయంత్రము ౬ గంటలకు బహిరంగసభ జరిగినది. అందు ఆహ్వానసంఘము ఎన్నుకొనబడెను. మునిసిపల్ చెయిర్మన్ శ్రీయుత మోతే నరసింహారావు శ్రేష్ఠి (జమీందారు) గారాహ్వాన సంఘాధ్యక్షులుగను, శ్రీఅడివి రామారావుపంతులు బి.ఎ.బి.ఎల్ శ్రీ మాజేటి రామచంద్రరావు శ్రేష్ఠిగార్లు కార్యదర్శులుగాను ఏన్నుకొనబడిరి. మహాసభాధ్యక్షులుగా కడపజిల్లా ప్రొద్దుటూరు వైసు చెయిర్మన్ శ్రీ కొప్పరల సుబ్బయ్యశ్రేష్ఠిగారును, ప్రారంభకులుగా కడప న్యాయవాదులు శ్రీ కె. గుండురావు పంతులుగారును ఎన్నుకొనబడిరి. ఉభయులును ఆ మండలములోనే కాకుండ పశ్చిమాంధ్రములో విశేష పలుకుబడిగలిగిన వారు.

ఆంధ్ర మహాసభా విధానములో క్రొత్తమార్పు మండలాంధ్రసభల నేర్పరచుటయై యున్నది. పశ్చిమాంధ్ర నాయకులను పూర్వ మండలములకును, పూర్వాంధ్ర నాయకులను పశ్చిమాంధ్ర మండలములకును సభాపతులుగా మార్చుట జరుగుచుండుట గమనీయమైనది. ఇదివరలో గంజాంజిల్లాసభకు శ్రీ దేశపాండ్య సుబ్బారావుగారు (నంద్యాల) గుంటూరుజిల్లా సభకు శ్రీ కె. కోటిరెడ్డి బారిష్టరుగారును,(కడప) కృష్ణాజిల్లాసభకు రావుబహద్దర్ సర్వేపల్లి నరసింహారావు పంతులుగారును అధ్యక్షులుగానుండిరి. పూర్వ పశ్చిమాంధ్ర ప్రముఖులలో అన్యోన్యము సంబంధము కలిగించుటచేత ఆంధ్రోద్యమము ద్విగుణీకృతముగ వర్ధిల్లి పత్వరాంధ్ర రాష్ట్రసిద్ధికై తోడ్పడును. క్రమముగా మిగతా ఎనిమిది జిల్లాలలోనుకూడ ఆంధ్రసభలు ఒకటి రెండు నెలలలోకూడనున్నవని తెలియుచున్నది. ఆంధ్రమహాసభా కార్యదర్శి శ్రీ సుసర్ల శ్రీరామ నృసింహంగారు యీసభల నేర్పాటు చేయుచున్నారు.

మైసూరు రాష్ట్రాంధ్రులనుగురించియు. దక్షిణాంధ్రులను గురించియు విచారణ సంఘములు, ఒక పక్షములోపలనే నియమింప బడగలవని తెలియుచున్నది.

హోమియోపతి వైద్య బిరుదాంకితము

రా. శ్రీ. పాస్టర్, జే. వై. ఇమ్మానుయేలు అయ్యంగారు, తాలూకా నిర్మల్. ఖసుబే సోన్. వీరు డాక్టర్,బోసు హోమియోపతికాలేజి, కలకత్తాకు, వైద్యపరీక్షనిచ్చి, ఆపరీక్షలో డిసుటింక్షన [Distinction]గా గెలుపొంది, ఎం.డీ; బిరుదాంకితముచు బడసియున్నారు. వీరు తమకుటుంబమున వంశపారంపర్యముగావచ్చు ఆయుర్వేద వైద్యమున యిరువది సంవత్సరముల అనుభవము గలవారై అనేకులకు వైద్యోపకారమును యిదివరకే చేయుచుండిరి. ఇప్పుడు హోమియోపతి వైద్యములో యుత్తీర్ణులగుటవల్ల తమచుట్టుపట్లనుండు యనేకులకు మరింత యుపకారము చేయుటకుగా నుండురని ఆశించు చున్నాము.

గుఱ్ఱముల, పశువుల ప్రదర్శనము

బహుమతుల యేర్పాటు

పుష్యశుద్ధ ౧. ౧౮౫౩ శకము నుండి ఏడు రోజులు [౧౯—౧—౩౨ బహుమన్] మాలెగాములో జాతరజరుగును: ఆసందర్భమున ఎద్దు, ఆవులు, మేకలు, గుఱ్ఱములు మొ॥ వాటి ప్రదర్శనముజరుగును, మంచిపశువులకు బహుమానములివ్వబడును.

ప్రదర్శనార్థమై వచ్చుపశువులుమనరాజ్యములోనేపుట్టి పెరిగినవిగా యుండవలయును. సిగ్గు క్లాసులోమాత్రము, వైస్రాల్కి గుర్రములు పాల్గొనవచ్చును.

ఈఏడు మనరాజ్యములో పుట్టి పెరిగిన నాలుగేండ్లగుఱ్ఱముల పోటీకొరకు, ౧౦౦రూ. బహుమానము ప్రత్యేకింపబడినది.

ప్రభుత్వ సైనికశాఖవారు, తమకు నచ్చిన గుఱ్ఱములను, రెజిమెంటుకొరకు కొనెదరు. అని పశువైద్య శాఖవారి ప్రకటన వలన తెలిసినది.

రాయబారము— ఆశాభంగము!

ఉస్మానియా విశ్వవిద్యాలయ కళాశాల సంఘముపక్షమున, సంఘకార్యదర్శి, సభ్యులు కవైరోజ్ ప్రొఫెసరు హాస్సెలరగు, మొకంజీకవకు రాయబారము నేగిరి. సంభాషణానంతరము, తేమలుమారునని రాయబారమునకు నమ్మికకలిగెను. కాని తరువాత జరిగినది ఆశాభంగము!

న్యాయవాదుల రాయబారము

నవాబు జుల్కదర్ జంగు బహాదరు, (హోమ్ ఆఫీస్) గారి పిలుపుపై. న్యాయస్థాన నియామకముల [తఖరుర్] విషయము జారియైన నియమముల విషయము చెల్పుటకు, ఈక్రిందివారు రాయబారమునేగి పైనియమముల తీసివేయుమని మార్పుజేయుమని, విషయముల విశదీకరించెను.

పండిత గోపాలరావు మిష్టర్ త్రివ్మి, గణపత లాల్, జనార్దనరావు దేశాయిగారు మొదలగువారు రాయబారులు.



గోలకొండ పత్రిక

మార్గశీర్ష శు॥ ౧ గురువారము

నిజాముగారి రజతోత్సవము

శ్రీవారి యుత్సవమును గురించి బ్రిటిషు ఇండియాలో కొన్ని అపోహములు ప్రబలినట్లు ౨౩ నవంబరునాటి కృష్ణాపత్రిక సంపాదకీయము వలన విశదమగుచున్నది.

- వీరి సిల్వరు జూబిలీకిగాను ౭౦ లక్షల రూపాయిల బాణ సంచా ఇంగ్లాండులో తయారు చేయబడు చున్నది.
- జూబిలీనాడు కోటి విద్యుద్దీపాలైన వెలిగించి రాత్రిని పట్టపగలుగ చేయజూచుచున్నారు.
- ఆనాడు నైజాము యువరాజు రజతశకటములో ఊరేగును. బీదసాదలకు ప్రత్యేకముగా విందు చేయుటకు ౧౦౦౦౦ గొర్రెలైనా తెగును.
- ఇంగ్లాండునుండి అధమము ౫౦౦ ఇంగ్లీషు మిత్రులైన విచ్చేసెదరు.
- ఈ జూబిలీ సందర్భమున నైజాముగారు తమ ప్రజలకు క్రొత్త రాజ్యాంగ సంస్కరణములు ప్రసాదించెదరు.

ఇవి పై పత్రికలోని కొన్ని విషయములు. ౭౦ లక్షల బాణసంచాలమాట అబద్ధమేయని మాకు రూఢిగా తెలిసినంతవరకు చెప్పగలము. కోటివిద్యుద్దీపాలు లేకుండినను, కొన్నిలక్షల దీపాలు వెలిగించిన చిత్రమేమియులేదు. రజతశకటము మొక్కడ తయారగుచున్నదో హైదరాబాదులో వారుమినహా గస్వామైనను ఇంకను బయలుదేరలేదు. పదివేల గొర్రెలు తెగిన తెగవచ్చును, ఇది విచిత్రముకాదు. ఇంగ్లాండునుండి కొందరు వచ్చిన రావచ్చును. సంస్కరణములు కానలెనని కొన్ని సంఘములు ఒకమున ప్రార్థించ బడినట్లు వినుచున్నాము. కాని గ్రభుత్వ పక్షమునకేమియు ప్రకటింపబడలేదు.

రజతోత్సవమును గురించి ఇంగ్లాండులో చాల పత్రికలు వ్రాయుచున్నారని వినుచుంటిమి. అవి పరమ ప్రమాణములుగా కొని కొన్ని దేశీయ పత్రికలు ప్రకటించుచున్నవి. ఈ రాష్ట్రము, ఏదో మధ్య ఆఫ్రికా ప్రాంతమని భావించుకొందురు. విపరీతపుసుడులైనా తేలకు మంచిరంగులిచ్చి ప్రకటించుచుందురు. నిజాంరాష్ట్రము మొటుదేశమని భ్రమించువారు హూయూసల్ రషీదు కాలము వారుగా భావింపవలెను. ఇచ్చట జనులును బ్రిటిషిండియావారికి తీసిపోరు. నాగరికతయందును, బుద్ధికౌశలమందును రాష్ట్రియులుమిచాల పేరెన్నికగన్నవారు. విద్యయందును తక్కువ వారు. బ్రిటిషిండియావారు మాత్రమెంతో విద్యావంతులో విదేశములలో పొల్చుకొందురుకాక.

కావున ఇకముందు బ్రిటిషిండియా వారు పుక్కిటి పురాణములు వ్రాసి కాలహరణము చేసికొనకుందురుగాక!

ఇటలీసేనల ముందు గమనము ఆగుట

అబిసీనియా సేనల అఖండ విజయములు

మొకటిపోయిన ప్రదేశములు తిరిగి అబిసీనియుల వశమగుట

అబిసీనియా చక్రవర్తిగారు డెస్సాకు పోవుదురనియు, అక్కడ స్వయముగా యుద్ధప్రపుయేర్పాటులను చేయుదురనియు వదంతి పుట్టియుండెనుగదా! ఈ డెస్సా ఉత్తరరంగములో నిది. కాని చక్రవర్తిగారు ఉత్తరరంగమునకు పోక దక్షిణరంగమునకు బోయి తిరిగి అడిస్ అబాబా చేరుకొనిరి. వీరునవంబరు ౧౬వ తేదిన ఉదయము విమానమెక్కి బయలుదేరిరి. విమానమునకు చుట్టును కొంతదూరమున రక్షకులుగల విమానములు అనుసరించెను. ఇటలీవారి కాపాడుటకు చక్రవర్తిగారికి ఇటలీవారిచేతిలో ముప్పు వాటిల్లగలదని తలచి అబిసీనియా ప్రభుత్వమువారు వారిజాడలను అరహస్యముగ నుంచిరి. వారు బయలుదేరిన తరువాతనే బయలుదేరిన సంగతిమాత్రము లివనము వారెటుబోయినది యొవరికిని తెలియలేదు; ౨౦వ తేదినాడు ఒక విమానము హరారుపై పోవుచుండెననియు, అది చక్రవర్తిగారిదే యైయుండవచ్చుననియు, అక్కడి ప్రజలు చెప్పుకొనుచుండిరట. చక్రవర్తిగారు తిరిగి ౨౧వ తేదినాడు అడిస్ అబాబా చేరుకొనినతర్వాత, యిపుడు తెలియవచ్చినయది.

వారు మొదట జిజిగ నగరసమీపమున విమానము దిగిరట. వారి విమానము ఆకాశమార్గమున చూడగనే ఆచటిప్రజలును, సైనికులును వారికి అఖండ స్వాగతమిచ్చిరి. చక్రవర్తిగారు బాగారుకాళ్ల యుద్ధముచేయవలెనని సైనికులను ప్రోత్సహించి ఆ నగరమున స్వీడను దేశమువారు నిర్మించిన వైద్యశాలలో చికిత్స నొందుచున్న తమయోధులను విచారములచే ఆదరించి, అక్కడినుండి మోటరులో దగబుర నగరము చేరిరి. అక్కడ వారమువినములక్రింద జరిగిన ఆవతేయుద్ధమున అబిసీనియులు పట్టుకొనిన యిటలీటాంకులను వారింటిని చూచిరి. అక్కడినుండి తిరిగి జిజిగకువచ్చి దక్షిణరంగమున సైనిక నాయకులగు జనరల్ నసీబు, జనరల్ వాహిబ్పాషాగార్లతో చాలసేపు ఆలోచించి యికముందు అనుసరించదగిన యుద్ధవిధాన విషయములను నిర్ణయించిరట. జిజిగనుండి మోటరులో హరారుకుపోయిరి. అక్కడను ప్రజలును సైనికులును గొప్పస్వాగత మిచ్చిరట. దేశ స్వాతంత్ర్యమునకై ప్రాణము సైతము లెక్కచేయక పోరాడవలసినదని సైనికులను ప్రోత్సహించి ఫ్రాన్సువారు అక్కడ నిర్మించిన ఆస్పత్రిలో క్షతగాత్రులను తమయోధుల నాదరించి, కొంతకాలము సైనికాధికారులతో సంభాషించి, తమ నగరమునకు పోవుటకై విమానము నెక్కిరట.

చక్రవర్తిగారి జాడలు యెంతో రహస్యముగ నుంచబడినను తెలిసికొని యిటాలీయులు కొన్ని సైన్యములు యేమోకాని, వారువారాడినుండి అడిస్ అబాబాకుబయలుదేరిన కొన్ని నిముషములకే రెండు యిటలీవిమానములు వానివెంట బడినవి. కాని చక్రవర్తిగారి విమానము యిటాలీయుల విమానములను వెనుకకాలుమారమునచేసి తుదకు అడిస్ అబాబాలోనికి అదృశ్యమయ్యెను. ఇట్లు ఆకాశయుద్ధముతప్పినది. ఆ యుద్ధమేజరిగియుండినచో అబిసీనియాయంతయు యిటాలీయుల వశమైనట్లే.

చక్రవర్తిగారిదే విమానము త్వరలో ఉత్తరరంగమునకును పోయి సైనికులను ప్రోత్సాహపరచెదరనియు, తగిన యేర్పాట్లుగావించెదరనియు తెలియుచున్నది.

చక్రవర్తిగారు దక్షిణమున ఒగడను రంగమునకుపోయి చూచివచ్చినతర్వాత అక్కడ యిటాలీయులు ముందుకువచ్చినారను వదియు. అబిసీనియాజాతి నాయకులు యిటలీపక్షమున చేరుచున్నారను వదియు. యిటాలీయులు విమానములనుండి బాంబులువేయుటచే జనులు భయపడి లొంగుచున్నారను నదియు నిజముకాదని ప్రకటించినారు.

* * * * *

గోరాహె స్వాధీనమగుట

హరారునందలి సైనికకేంద్రమునుండి వచ్చుచున్న వార్తలను చూడగా అబిసీనియాసేనలు ముందుకు నడుచుచున్నవట. ఒకటిరెండువారముల క్రిందపోయిన దానికిపైనున్న రాస్‌దస్టాగారి సేనలకు లిబికొనవలెనని యున్నదట. రెండువది వానలవలన మిరుగు వదవలకు గోరాహెవరమును పట్టుకొనెనట మాకడని వెలిషిబేలిప్రాంతము వైపు పోవుచున్నదట. వారానులో యుద్ధముగతవారము వారినకర్పరి మకొనిన ప్రదేశముమరల అబిసీనియా వారిస్వాధీనమైనదట. ఇక్కడ అనరేకు ౨౫మైళ్లదూరమున నున్న గోమషినగరమునుకూడ అబిసీనియులు వశపరచుకొనిరట. అబిసీనియులు మున్గునడమకొలది యిటలీసేనలు వెనుకకుపోవుచున్నవట. బహుశా అసేలీసేనలు వెనుకకుపోవుచున్నవట జమాలా అనే నలనాయకుడను గ్రాజియానిగారు అబిసీనియులు యింకనుముందుకు వచ్చినతర్వాత యెదిరించ దలచినట్లున్నది. ఇంకొకచిల్లివార్త యేమనగా యింతవరకు అబిసీనియా సేనల నెదిరించుటకు యిటలీజాతీయులెవరును సంపబడలేదు. కాని ఆఫ్రికాజాతీయులే నియోజించబడుచుండిరి. ఇపుడు గోరాహెసమీపమున యిటలీసేనలలో ఆఫ్రికాజాతివారు నిలుగబడి యిటలీసైనికులను యెదిరించి ౩౦ మందిని చంపిరట. యీ కారణముచేత ఒగడనురంగమున యిటలీసేనలు ముందునడవజాలకున్నవట. మతిహారరునగరమందలి జనులందరను పంపివేయుచున్నారట; యెందుకో?

ఇటలీయుల ప్రగల్భములు

ఒగడను రాష్ట్రమునందు దక్షిణభాగము, మధ్యభాగము యిటలీయుల స్వాధీనమనియు, యీప్రదేశములందున్న జాతినాయకులు యిటలీపక్షము చేరెననియు. హసనేనిపాలితును వాడు ౨౫౦౦౦ మందిలో చేరెననియు యిటలీప్రభుత్వమువారు నవంబరు ౨౧వ తేదిన ప్రకటించిరి.

ఉత్తరరంగమున యిటలీసేనలు టకాజెనదివరకుగల ప్రదేశము నాక్రమించుకొని యున్నవట. ఇక్కడియిటలీవారు యింతవరకు వశపరచుకొనిన ప్రదేశమున తమఅధికారము స్థిరము గావించు యేర్పాట్లుచేయుచు ముందునడచుటలేదట ఆంగ్లో—యీజిప్టు—సూడాన్ సరిహద్దునుండి అజ్బవరగమునందున, దాదాపు ౧౦౦ మైళ్లముఖముగ ప్రాంతము యిటలీసేనల స్వాధీనమందున్నది. కాని మకాలెకు దక్షిణమున నవలయాకారముగనున్న ౧౦ మైళ్లముఖముగల ప్రదేశములో మాత్రమే ఆపైయేర్పాటులను

ముగించినట్లు. ఇట్లుండ తెంబియను హొంటిము రాస్ సెయాంగారును, పూడి శైఖరున్న రాస్ కాసాగారు మూడుకడను ఆరేలిగాడ్రామను తమతమ సేనలతోటి యిటలీసేనలకు ఎక్కడికిగ్గించుచుండ, రాస్ కాసాగారు ౧౨౦౦౦౦ మందితో అంబాలగివద్ద యెదిరించుటకు కాచుకొని యున్నాడట. ఇటలీవారేవిధమునమైనను రాస్ కాసాగారిని తమవైపునకు త్రిప్పుకొనజూచుచున్నారు. అతడువచ్చినచో అతనికొడుకును వచ్చుననియు,యికఆరంగమున అబిసీనియాపక్షము న యేలోకాని ఉండదనియు అప్పుడు టానా సరస్సును మరువుగ పట్టుకొనవచ్చుననియు వారిఆశ. కానిరాస్ కాసాగారు శత్రువులపక్షము చేరరని అబిసీనియుల దృఢవిశ్వాసమైనట్లు నవంబరు ౨౩వ తేదినాటి అస్మరావార్తలో గలదు. ఆరేలుగారు తమసేనలతో టకాజెనదినాటి యున్నిరపగా, అసేటిసేనలు తుపాకిగుండ్ల వర్షము కురిపించి ఆ సేనల జంపిరట. టకాజెనదిని యిటలీసేనలాక్రమించుకొని యుండుటచే అక్కడ అబిసీనియాసేనలకు సహకారకుటలేదట

మకాలెలో అబిసీనియుల విజయము

రాస్ సేయం, మకాలెకు ఉత్తరమున, ఇటాలీయులతో పోరాడెను. ఈ పోరాటలో ౩౦౦ ఇటలీయోధులు ఒకకర్నలుతోసహా మరణించిరి. ముగ్గురు అధికారులు ౪౦౦౦ తుపాకులు, ౪ మషీనుగనులు, కొంతమంది అబిసీనియులకు చేజిక్కెననియు. యువరాజు తనమామగారిసేనలతోసహ హాచర్‌లో ప్రార్థనసల్పెననియు,అడిసుఅబాబానుండి వచ్చిన ౨౪ నవంబరునాటి వార్త తెల్పుచున్నది.

ఇటాలీయులకు అపజయము

గోరాహెను స్వాధీనము చేసికొనినప్పటినుండి ముందుకుసాగు ఇటాలీసైన్యము పెద్దవర్షములవల్ల పోవూలిలోనే ఆగినది. అక్కడినదులు, పొంగి పొరలుచున్నవని, ముగాషోనుండి ౨౫ నవంబరునాడు వచ్చిన రూటరు వార్తలవలన తెలియుచున్నది.

చక్రవర్తి రాక

